# యామిని

**'సు' భాను**

వెండి వెలుగుల వేసంగి చంద్రుడు వినీలాకాశం మీద విరగబూసిన విరజాజి పొదలా విలసిల్లుతున్నాడు. వింజామరతో విసురుతున్నట్టుగా సన్నని పిల్లగాలి లయగా కదులుతూ వయ్యారంగా వీస్తోంది. సమయం రాత్రి పదిగంటలు. శబ్దలేమితో నిర్మానుష్యంగా వున్న ఆ వీధిలోకి అడుగుపెట్టాడో అగంతకుడు.

ప్రణయమందిరం అని రాసివున్న యింటి ముందాగి, ఓసారి అటు యిటు కలియజూసి మెల్లిగా గేటు తీసుకుని లోనికి అడుగుపెట్టాడు. కంపౌండ్‌లో కాలిడగానే మంద్రని పరిమళాల గుబాలింపు అతని నాసికా పుటాలను గుప్పున తాకింది. మరులు గొలిపే ఆ సౌందర్య సౌరభానికి ముగ్ధుడవుతూ ఆ ప్రాంగణాన్ని పరికించి చూశాడు.

ఆధునికంగా నిర్మించబడిన యిల్లు. ఆ యింటి ముందర అమర్చబడిన క్రోటన్ మొక్కలు, వాటినానుకుని అటు యిటు వివిధరకాల పూలపొదలు వెన్నెల వెలుగులో మోహరించిన దయ్యాల్లా కనిపిస్తున్నాయి. ఆ వెన్నెల రాత్రిలో ఆ సుమాల సువాసన అతని మనసును పులకరింపజేస్తోంటే కాసేపక్కడే హాయిగా గడపాలనిపించిందతనికి. కానీ, తాను వచ్చిన కార్యం గుర్తొచ్చి అప్రమత్తుడయ్యాడు.

నిలువుటద్దంలో తన అందాల్ని ప్రతిబింబజేసి తనివి తీరా వీక్షిస్తోంది. ఒంటిమీద నూలుపోగైనా లేకుండా లైటుకాంతిలో మంచులో తడిసిన ఖజురహో శిల్ప సౌందర్య రాశిలా మిల మిల మెరిసిపోతోందామె. వయసు మూడు పదులు దాటొచ్చు. అయినా ముడతలు లేకుండా ముగ్ధమనోహరంగా నునుపుదేలి వుందామె మేను. చామన ఛాయ. పుష్టిగా వున్న ఒళ్ళు. ఒద్దికైన ఆమె అవయవ సంపద చూస్తోంటే అతని కనుపాపలు చలనరహిత శిలల్లా నిశ్చలంగా వుండిపోయాయి. ఏనాడు

అడుగులో అడుగేసుకుంటూ కిటికి వద్దకెళ్ళి లోనికి తొంగిచూశాడు. చిక్కని కాంతి వెలుగులో తేటగా మెరిసిపోతోందాగది. మనుష్య సంచారం లేదనిపించగానే గుమ్మంముందుకొచ్చి తలుపును మెల్లగా నెట్టాడు. అది గడియ వేసి వుండకపోవడంతో తోసుకుని లోనికి ప్రవేశించి మళ్ళీ తలుపు దగ్గరగా వేశాడు.

విశాలమైన గది. అందులో ఖరీదైన వస్తువులు. వాటి అందం పెరిగేవిధంగా అమర్చబడి వున్నాయి. ఒక్కో వస్తువును కళ్ళు విప్పార్చి ఆశగా చూస్తూ వాటి విలువను బేరీజు వేసుకుంటూ, ఆ గది నుండి దారి తీసే యింకో గదిలోకి అడుగుపెట్టబోయి గుమ్మంలోనే నిట్టనిలువుగా బిర్రబిగుసుకు పోయాడతను.

ఎదురుగా ఊపిరి సలపనీయని దృశ్యం. తడిఒంటితో తళ తళ మెరిసిపోతూ ఓ నగ్నసుందరి. తడిసిన తన కురులను ఆరబెట్టుకుంటూ,

చూసెరుగని అతివ అందాల పొందిక దృశ్యం అతని కనుల ముందు రంగుల చిత్రంలా సాక్షాత్కారింపబడేసరికి అతని మతిపోయింది. అలాంటి అనుభవం ఎప్పుడూ ఎరగక పోవడం వల్ల వయసు రేపే అలజడి మనసును రెచ్చగొడుతుంటే ఎదలో కలవరం అలల్లా చెలరేగసాగింది. ఆ మైమరుపులో తానెక్కడున్నాడో, ఎందుకొచ్చాడో పూర్తిగా మర్చిపోయి తదేకంగా అటు వైపే దృష్టిని కేంద్రీకరించాడు.

అలా కళ్ళు విప్పార్చి చూస్తుండగానే ఆమె నైటి వేసుకోవడం, కురులు దువ్వి విరులు పెట్టుకోవడం స్వప్నంలో లాగా రసవత్తరమైన ఘట్టం క్షణాల్లో ముగిసింది. అయినా అతను మంత్రముగ్ధుడిలా అలాగే వుండిపోయాడు.

తన మేకప్ అయిపోగానే బయటకు రాబోతూ గుమ్మంలో వున్న అపరిచితున్ని చూసి అవాక్కయిందామె. అంతలోనే సర్దుకుని చిన్నగా నవ్వుకుంటూ అతన్ని చేరింది. అతను ఆమె వచ్చిన అలికిడిని కూడా పట్టించుకోకుండా అదోలా ఆమెనే చూస్తూండిపోయాడు. అతని తదేక దృష్టిని, అందులో యిమిడి వున్న మైకాన్ని చూసి తొలుత ఆశ్చర్యపోయినా, అందుకు కారణమేమిటో తృటిలోనే గ్రహించింది. లోలోన సిగ్గుపడుతూ-''ఎంతసేపైందొచ్చి''...

అతని చేతిని పట్టి కుదుపుతూ అడిగింది.

ఆమె తాకిడికి తృళ్ళిపడి తేరుకున్నాడతను. వాస్తవ స్థితిలోకి రాగానే పట్టుబడిపోయానని భయంతో అతని ఒళ్ళు నిలువునా వణికింది. ఒక్కసారిగా ఒంట్లోని నీరంతా చెమట రూపంలో బయటకు ప్రవహించసాగింది. ప్రస్తుత స్థితిలో తనేం చేయాలో అతనికి పాలుపోలేదు. త్వరలో జరగబోయే పరిణామం ఎలా వుంటుందో ఊహిస్తేనే అతని అణువణువు భయంతో భీతిల్లిపోసాగింది. అవేమీ గ్రహించని ఆమె-''ఎంత సేపైందొచ్చి'' అంటూ అతని చేతిమీదున్న తన చేతితో నొక్కుతూ అడిగింది.

అందుకు సమాధానం ఏం చెప్పాలో ఎలా చెప్పాలో అర్థం కాలేదతనికి. కానీ,

ఆమె చేయి తన చేతిని నొక్కి పట్టి వుండడం వల్ల ఏదో సెగ అతనిలో రాజుకుంటుంటే- ''మీరు...మీరు...అద్దమ్ముందు....'' వాక్యం పూర్తి కాకుండానే అతని నోరు ఎండిపోయింది. అది భయం వల్లనో, లేక ఆ దృశ్యం మరోసారి అతని మదిలో మెదలడం వల్లనో కానీ, శబ్దం లేకుండా ఉత్తపెదాలు మాత్రమే కదలసాగాయి.

''అద్దం ముందు''.... అన్న పదం వినగానే మొత్తం అర్థమైపోయిందామెకు. తనను అచ్ఛాదన లేకుండా చూశాడని అర్థమవుతోంటే- ''అయితే ఆ గదిలోనే వుండక పోయారా...'' కినుకగా సిగ్గుపడుతూ అతని చాతిపై తలవాల్చి ముద్దముద్దగా అందామె.

అంతకు ముందు చూసిన దృశ్యం నుండి యింకా కోలుకోకముందే ఊహించని విధంగా ఆమె ఎదపై వాలడం అతన్ని యిరుకున పెట్టింది. ఒకవైపు పీకల వరకు కూరుకున్న భయం. మరోవైపు ఒళ్ళంతా కమ్ముకున్న మోహం. ఏం చేయాలో అతనికి అంతుచిక్కడం లేదు. అప్రయత్నంగా అతని చేయి ఆమె తలపైకి చేరింది. వెంటనే ఆమె తన రెండు చేతులతో అతన్ని చుట్టేసింది. అంతే-అతనిలో భయం క్రమక్రమంగా వదలసాగింది. ''ఏది ఏమైనా కానీ, ఈ అవకాశాన్ని మాత్రం వదులు కోవద్దు'' అనుకుని ఆమెను గట్టిగా వాటేసుకున్నాడు. అతనిలో ఏదో ఆపేక్ష

**కథల పోటీ శృంగారం విభాగంలో కన్సొలేషన్ బహుమతి (రూ.1,250) కథ**


అలా అలా ముసురుకోసాగింది.

అతనిలో ఉద్భవించిన ఆ కోరిక, అతనిలోని భయాన్ని తునాతునకలు చేసింది. భయం పునాదుల మీద మోహపు వేర్లు బలంగా పాతుకున్నాయి. తన ఉనికిని, తానొచ్చిన పనిని పూర్తిగా మర్చిపోయి ఆమె ఆలింగనంలో ఆదమరిచిపోయాడు. ఆ మోహపు ఉచ్చుతోనే ఆమెను బెడ్‌వైపుకు నడిపించబోతుంటే అతన్నుండి విడివడి-

''మీరు కూర్చోండి, టీ తెస్తాను'' అని అతిధికి మర్యాద చేస్తున్నట్లుగా లోనికెళ్ళిందామె.

మళ్ళీ అతనిలో పూర్వపుపరిస్థితి మేల్కొంది. ''ఈవిడ నాకు మర్యాద చెయడమేమిటి? యిది ఎటువెళ్ళి ఎటు తిరుగుతుందో, ఏ క్షణాన ఏం జరుగుతుందో''నని దడపుట్టిందతనికి. అక్కడి నుండి త్వరగా వెళ్ళిపోదామని క్షణం ఆలోచించాడు. కానీ, అప్పటికే సగం ముసురుకున్న మోహపు పొరలు అంత ఈజీగా అతన్ని కదలనీయలేదు. ఏదేమైనా పరవాలేదు. ఈ సుఖం మాత్రం కావాలి. దాన్ని వదులుకోలేను. తర్వాత ఏం జరిగినా భరించడానికి సిద్ధమే అని వాంఛనిండిన మనసుతో స్థిరంగా అనుకున్నాడతను.

ఆమె టీ తీసుకొచ్చి అతని కందించింది. బెడ్‌పై కూర్చుండి కూర్చుండనట్టుగా కూర్చుని బెరుకుబెరుగా టీ తాగసాగాడు. అతని పక్కనే కూర్చుని, అతన్నే నిశితంగా చూడసాగిందామె. మామూలు డ్రెస్సేసుకుని సాధారణంగా వున్నాడతను. ఆమె ఊహించినట్లుగా ''హైక్లాస్ హుందాతనం అతనిలో ఏ కోశానా కనబడకపోయేసరికి ఆమె మనసు కాస్త శంకించింది. కానీ, ఈరోజుల్లో స్థితిమంతులు కూడా మామూలు వారిలాగే వుండడం సహజం. ఈరోజుల్లో ఎవరిని ఎలా ఊహించుకోవాలో ఒక్కోసారి అంతుపట్టదు. ఇతను కూడా అలాంటి కోవకు చెందినవాడే కావచ్చు''అనుకుంది. హుందాతనం లేకున్నా పొడుగ్గా దళసరిగా వున్నాడతను. వయసు పాతిక మించి వుండదు. మంచి యవ్వనాన్ని పొదిగున్నవాడిలా కనిపిస్తున్నాడు. అతనిలోని బెరుకు చూస్తోంటే అనుభవం లేకపోవడం వల్ల ఏదో తెలీని అనీజిగా ఫీలవుతున్నాడనుకుంది.



అతను తాగిన టీ కప్పునందుకుని-పక్కనున్న టీపాయ్‌మీద పెడుతూ- ''మీ పేరు చెప్పనే లేదు.'' చిన్నగా నవ్వుతూ అంది.

నా పేరుతో పనేమిటి? మనసులో అనుకుంటూ ''సాగర్'' తడబడుతూ అన్నాడు.

''ఏం చేస్తున్నారు.'' తలపంకించి అతన్నే చూస్తూ అడిగింది.

అది వినగానే గుండెల్లో రాయిపడ్డట్టుయ్యిందతనికి. సమాధానం ఏమని చెప్పాలో అర్థం కాలేదు. ఎరక్కవచ్చి యిరుకున పడ్డానని లోలోన బాధపడుతూ ఏదో ఒకటి చెప్పక తప్పదని-''ఏమీ లేదు ప్రస్తుతం ఖాళీగానే వున్నాను.'' ఆమె చూపుల్ని తప్పించుకుంటూ అన్నాడు.

''రాఘవజీ మీకిదివరకే తెలుసా?''

''ఆయ నెవరూ....?'' కంగారుగా అన్నాడు.

''మిమ్మల్ని యిక్కడకు ఎవరు పంపారో..... ఆయన!''

ఊహించని విధంగా ఆమెనుండి వెలువడే ప్రశ్నల వర్షం అతన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే భయపడుతూ మౌనంగా వున్నాడు.

అతన్నుండి సమాధానం లేకపోయేసరికి- ''ఆయన ఒక్కొక్కరికి ఒక్కోరకంగా తెలుస్తుంటాడు. మీకెలా తెలుసో-అడిగాను. యిష్టం లేకపోతే చెప్పకండి''అంటూ వయ్యారంగా నడుచుకుంటూ వెళ్ళి గది తలుపు వేసొచ్చి అతనికెదురుగా నిల్చుంది. అప్పటికి సాగర్‌కు కొంచెం అర్థమైంది. 'తనను ఎవరో పంపించారనుకుని, అంతగా ఆదరిస్తోందామె' అనుకున్నాడు. అలా అనుకోగానే అతనిలోని సగం భయం పోయింది. ఆమె చూపుల్లోని

ఏదో మత్తు అతని కళ్ళల్లో ఇంకుతుంటే లేచి ఆమె కెదురుగా నిల్చున్నాడు. యిద్దరి కళ్ళల్లోను ఏదో ఆర్తి. ఉచ్ఛ్వాస, నిశ్వాసాలు భారంగా కదులుతున్నాయి. అప్రయత్నంగా ఆమె భుజంపై చేయివేసి నొక్కాడతను. ఆ తీయనైన బాధకు మత్తుగా మూలిగిందామె. ఆమెనలాగే పూర్తిగా హత్తుకుని బెడ్‌పైన కూర్చోబెట్టాడు. తొలుత తను చూసిన ఆమె దివ్యరూపం అతని మదిలో మెదిలింది. అంతే-ఆమె అణువణువును తడుముతూ ఆమె నుండి నైటీని వేరు చేశాడు. యిప్పుడతనిలో భయం పూర్తిగా తొలిగిపోయింది. కానీ, ఆమె తనను చేరదీయడం అతన్ని ఆశ్చర్యచకితున్ని చేసింది.

ఆ గదిలోని లేలేత కాంతి వెలుగులో ఆమె నగ్నరూపం దివ్యమనోహర శిల్పంలా మెరిసిపోతోంది. మబ్బువలువల్ని కోల్పోయిన గగన సీమలా ఆమె, ఆ ఆకాశ అందాల్ని ఏక ఛత్రాధిపత్యంగా ఏలాలన్న ఆకాంక్షతో ఆరాపడుతోన్న నెలరాజులా అతను, శృంగార కాసారంలో ఈదులాడాలని రసవేదికను అలరించి వున్నారు.

ఆమె మేనంతా రసామృతాన్ని నింపుకుని వుందేమో, ఆ రసభాండాన్నతడు దాహార్తుడై ఆత్రంగా తన అధరాలతో ఆలింగనం చేస్తున్నాడు. ఆ బంగారు మేను తల్పంపై అతను ముద్దుల ముత్యాల్ని పేర్చుతోంటే, గిలిగింతల పులకింతతో సోలిపోతూవిరించి వేలి తాకిడికి గాఢనిట్టూర్పుల గానాన్ని ఆలపించే విపంచిలా కదిలిపోసాగిందామె. ఆమె కలవరింతల కదలికకు అతను ప్రిదిలి, తన మదిలో మెదిలిన మదన కేళికై ఆ జవ్వని కడలిలో గిలిలో జాలరై అడుగిడాతను.

సన్నని ఊర్పులతో ఊగిపోతున్న సాగర తరంగంలా ఆమె. ఆ తరంగాలను ఛేదిస్తూ ముందుకెళ్తున్న నావలా అతను.

తడితాకిడి కోసం తపించిపోతున్న కొండ చెరియలా ఆమె. తాపం హోరుతో ఎగిసి ఎగిసి దూకే అలల కెరటంలా అతను.

మైనం ముద్దలా కరిగిపోతూ ఆమె...అగ్ని శకలంలా రగిలిపోతూ అతను...

ఎన్నో నిస్వనాలు....ఎన్నెన్నో నిట్టూర్పులు....యిద్దరిలోంచి బహిష్కృతమవుతోంటే, ఆ గదిలోని లైటు కాంతి బేలగా వారిరువురి కామకేళిని వీక్షిస్తోంది. వెన్నెల తాకిడికి కలువ పువ్వు విచ్చుకునే మధురమైన రసకావ్యమొకటి ఆ గది మదిలో నిలిచిపోయింది.

మదనుడి మన్మథ లీలకు మైమరిచి ఆమె మత్తుగా తేలిపోతుంటే, రాసక్రీడ ముగియగానే చప్పున ఆమె నుండి విడివడ్డాడతను. అతని ఒంట్లోని మోహం వదిలిపోయి వెన్నులో సన్నని వణుకు మొదలైంది. రస అంచులు దాటకముందే తన నుండి విడివడిన అతన్ని అరమోడ్పు కనులతో కృతజ్ఞతగా చూస్తూ- ''బాత్ రూం అటుంది.'' నవ్వుతూ చేతితో చూపించింది. దబ్బున తన దుస్తుల్ని అందుకుని బాత్‌రూంలోకి దూరాడు సాగర్.

ఒకవైపు అద్భుతమైన అనుభవం. మరోవైపు ఎడతెగని భయం. రెండింటి మధ్యన అతని మనసు నలిగిపోతుంటే-''మర్చిపోలేని అనుభూతి మిగిలింది. ఏమాత్రం ఆలస్యం చేయకుండా యిక్కడి నుండి వెళ్ళిపోవాలి'' అని స్థిరంగా అనుకుని గదిలో అడుగుపెట్టాడు. అతన్ని చూసి నవ్వుతూ ''మీరు కూర్చోండి. క్షణంలో వస్తాను'' అని ఆమె బాత్రూంలోకి వెళ్ళింది. తను వెళ్ళడానికి ఇదే సరియైన సమయంగా భావించిన సాగర్, ఓసారి చుట్టూ కలియజూసి చేతి బ్యాగ్ తీసుకుని బయటపడ్డాడు.

★ ★ ★

ఆ రూపాయల్ని చూస్తోంటే సాగర్ మతి పోతోంది. మొత్తం యాభై, వంద నోట్లే. అన్ని రూపాయల్ని ఏనాడు చూసెరుగడతను. చేతిలో యింతెత్తుగా కనిపిస్తున్న ఆ డబ్బును ఒకటికి రెండుసార్లు లెక్కబెట్టాడు. సరిగ్గా ఐదువేలున్నాయవి. వందలు మాత్రమే చూసిన అతను తొలిసారిగా అంత డబ్బును చూస్తోంటే వాటిని ఏం చేయాలో, ఎలా ఖర్చుపెట్టాలో పాలు పోవడం లేదు.

అనుకోని విధంగా అపురూపమైన ఆడదాని పొందు, అదనంగా అయిదువేలు కలిసి రావడం అతనికి చెప్పలేని ఆనందంగా వుంది. ఒక్క దెబ్బకు రెండు పిట్టలు పడ్డాయని మురిసిపోతూ, ఆ డబ్బుల్ని ఎదపై పెట్టుకుని కాసేపు సంతృప్తి చెందాడు.

అన్ని డబ్బుల్ని పొదిగివున్న ఆ చిన్నారి బ్యాగ్‌లో యింకేమైనా వున్నాయేమోనని, దానికున్న అరల్ని తెరచి చూశాడు సాగర్. డబ్బులు కనపడలేదుగానీ, కొన్ని కాగితాలు ఓ కవర్ కనిపించాయి. ముందుగా కాగితాలన్ని విప్పి చదివాడు. ఆ కాగితాలన్నీ ఒకే విధంగా వున్నాయి. ''ఫలానా వ్యక్తి నుండి డబ్బులు ముట్టాయి. అతన్ని నీ వద్దకు పంపుతున్నాను.'' అంటూ రాఘవజీ అనే అతను ఆమెకు రాసి పంపిన వుత్తరాలవి. వాటిని చూడగానే సాగర్‌కు విషయం అర్థమైంది. ఆమె ఒక వేశ్య అని, ఆమె వద్దకు రాఘవజీ అనే బ్రోకర్ డబ్బులు తీసుకుని కస్టమర్స్‌ని పంపిస్తుంటాడని.

అలాగే యింకో కవర్‌ని తెరిచాడు. ముత్యాల్లాంటి అక్షరాలతో నీటుగా రాసివున్నదో వుత్తరం.

గౌరవనీయులైన అనాథబాలల ఆశ్రమ మేనేజ్‌మెంట్‌గారికి-

మీరు అనాథబాలలను చేరదీసి, వారికి సకల సౌకర్యాల్ని కలుగజేస్తున్న మీ సేవలు అమూల్యమైనవి. నేను అనాధ లాగే పెరిగి ఆకలి తీరక, ఆశల్ని చంపుకోలేక, అవసరాలు సరిపోక అనూహ్యమైన స్థితిలో హేయమైన వృత్తిలో కూరుకుపోయి అర్థరహితమైన బతుకును వెళ్ళదీస్తున్నాను. నాలాగే వారి బతుకులు కూడా అర్థలేమిగా మారకూడదని, వారి సరియైన పోషణకు ఉడతాభక్తిగా ఐదు వేల రూపాయల్ని ఈ వుత్తరంతో పాటు పంపిస్తున్నాను స్వీకరించగలరు.

ఇట్లు,

ఒక అనాధ 'యామిని'

వుత్తరం చదవగానే సాగర్ మనసులోని ఆనందం యిగిరిపోయింది. ఏదో వెలితి అతని మదిలో మెదులుతోంటే మెల్లగా ఆ డబ్బుల్ని బ్యాగ్‌లో పెట్టి, మరోసారి ఆ వుత్తరాన్ని చేతిలోకి తీసుకున్నాడు.

★ ★ ★

ఆమె ఇంటి గేటు తీసుకుని కంపౌండ్‌లో అడుగుపెట్టాడు సాగర్. అడుగులో అడుగేసుకుంటూ గుమ్మం ముందుకెళ్ళి తలుపుల్ని నెట్టాడు. అవి కదల్లేదు. అటుగా వున్న కిటికీ వద్దకెళ్ళి మెల్లిగా తోశాడు. అది తెరుచుకుంది. లోపలంతా నిశ్శబ్దం. యిక ఆలస్యం చేయకుండా దొడ్డిదారిగుండా యింటి వెనకకు నడిచాడు. అక్కడకు చేరగానే వెనకాల తలుపులు బార్లా తెరిచివున్నాయి. బయటకు ఎవరైనా వచ్చారేమోనని కాసేపు అలాగే చూసి ఎవరూ వచ్చిన అలికిడి కనిపించపోయేసరికి, పిల్లిలా నక్కుకుంటూ తలుపు వద్దకు చేరాడు. లోనికి తలవంచి గదంతా పరికించి, దబ్బున లోనికి ప్రవేశించాడు. అది వంట గది. వంట సామాగ్రంతా ఎక్కడివక్కడా నీటుగా పొందుపరిచి వున్నాయి. ఆ గదిని దాటుతూ యింకో గదిలోకి వెళ్ళాడు. ఆ గది కూడా నిర్మానుష్యంగా లైటు కాంతిలో మెరిసిపోతోంది. విశాలంగా వున్న ఆ గదిని రెండుగా చీల్చుతూ ఓ ఖరీదైన కర్టెన్ వుంది. ఓ పక్క సోఫాసెట్లు, మధ్యలో టీపాయ్,




## ఘోస్ట్?

**సినిమా సినిమాకి తన పాత్రలో వైవిధ్యాన్ని ప్రదర్శించే నటుడు కమల్‌హాసన్. చాలా కాలం తరువాత 'భామా! రుక్మిణి' హిందీ వెర్షన్ ద్వారా హిందీ ప్రేక్షకులకు (డబ్బింగ్ కాకుండా) కనిపించనున్న కమల్ హాసన్ మరో హిందీ చిత్రంలోనూ ఓ డిఫరెంట్ పాత్రలో నటించబోతున్నాట్ట. ఇంతకీ ఆ పాత్రేంటో తెలుసా? ఓ ఘోస్ట్! 'హలో హిందుస్తానీ' అనే ఆ సినిమాలో ఓ ఘోస్ట్ పాత్రలో వెరైటీగా కనిపించబోతున్నాట్ట. ఘోస్ట్‌గా అందర్నీ భయపెడతాడో ఆకట్టుకుంటాడో సినిమా వచ్చేవరకూ ఆగాల్సిందే!**

**-జె.ఎం.**

## కథలపోటీ శృంగార విభాగంలో కన్సొలేషన్ బహుమతి పొందిన రచయిత సుభాను



పేరు బోయిన భాస్కర్. కలం పేరు 'సు'భాను. వయస్సు 26. వృత్తి తాపీ మేస్త్రీ.

వార, మాస పత్రికలలో వచ్చిన నా ఐదో కథ 'యామిని'కి కన్సొలేషన్ బహుమతినిచ్చి నన్ను ప్రోత్సహించిన 'ఆంధ్రభూమి'కి నా కృతజ్ఞతలు.

ఇదివరకు రాసిన నాలుగు కథల్లో తొలిగా 'స్వాతి' స్వాగతం పలికితే, అన్వేషణ, ఆహ్వానం పత్రికలు నన్ను స్వీకరించాయి.

కథ రాయాలనే ఆలోచన ఆంధ్రభూమి పాఠకుడనైన తర్వాత కలిగి, నా మొదటి కథ 'భూమి'లోనే పడాలని ఆశిస్తే నెరవేర లేదు. కానీ ఇప్పుడు ఏకంగా బహుమతి ద్వారా నా అభిమాన పత్రికలో కథ రావడం నేను గర్వంగా ఫీలవుతున్నాను. నా రెగ్యులర్ పఠన పత్రికలే అన్నీను.

నచ్చిన రచయితలు-చలం, బుచ్చిబాబు, కొడవటిగంటి కుటుంబరావు, శ్రీశ్రీ, రావి శాస్త్రి, అల్లం రాజయ్య మొదలైనవారు.

-'సు'భాను

అటుపక్కగా టీవీ సెట్ వున్నాయి. యింకో పక్క కోడిగ్రుడ్డాకారంలో పొడవాటి డైనింగ్ టేబుల్, దాని చుట్టూ ఆరు చైర్లు వున్నాయి. ఆ గదిని దాటి యింకో గదిలోకి పోబోతుంటే దాని పక్కగదిలోంచి ఏదో అలికిడి వినిపించి టక్కున ఆగాడు. అవి వినవస్తున్న గదిముందుకొచ్చి చెవుల్ని రిక్కించాడు. ఏవో మాటల సవ్వడి. మంద్రస్థాయిలో వినవస్తోంటే, అటుపక్కగా వున్న కిటికీ వద్దకు చేరి కర్టెన్ కాస్త తొలగించి లోనికి చూశాడు.

నలభైయేళ్ళున్న ఒకతను బెడ్‌పై నిలువుగా పడుకుని వున్నాడు. అతని ఛాతిమీద తలవాల్చి అడ్డంగా పడుకుందామె. ఆమె ముంగురుల్ని కుడిచేత్తో మెలిపెడుతూ---''అలా జరుగుతుందని నేను మాత్రం ఊహించానా! ట్రైంకు ఫోన్ చేద్దామంటే కుదర్లేదు'' అన్నాడతను.

''జరుగుతే జరగనీ...కానీ, అతనలా డబ్బులు తీసుకుపోవడమే నన్ను బాధిస్తోంది.'' సీలింగ్‌పైకి అదోలా చూస్తూ అందామె.

''దొంగోడికి దొంగబుద్ధికాక మంచి బుద్ధుంటుందా! అతని గురించి పదే పదే ఆలోచించి మనసును పాడుచేసుకోకు. ఓ రెండ్రోజులు కస్టమర్స్ రాలేదనుకుని సరిపెట్టుకో.'' అని ఆమెను తనవైపునకు లాక్కున్నాడు.

''సరేలే...వదులు. ఎవరో కస్టమరొస్తాడన్నావ్. రాత్రంతా అతనితో వేగలేక ఏడవాలి. యిక నువ్వూ అంటే చావాల్సిందే.'' అంటూ అతన్నుండి విడిపించుకోబోయింది.

''వాడు వచ్చేసరికి యింకో గంటవుద్ది. ఈలోగా నాపనైపోతే వెళ్ళిపోతా...!'' అంటూ ఆమెను పూర్తిగా తనవైపుకు మలుపుకున్నాడు.

ఆ దృశ్యం చూస్తున్న సాగర్‌కు కించిత్ చలనం కలగలేదు. కానీ, ఆమెమనసులో తను దొంగగా ముద్రించబడడం అతనికి బాధేసింది. అంతే- యింకేమాత్రం ఆలస్యం చేయకుండా సోఫాల దగ్గర కొచ్చాడు. అక్కడ షెల్ఫ్‌లో నుండి ఓ కాగితం తీసి గబగబా ఏవేవో రాసి, డబ్బులున్న బ్యాగ్‌ను ఆ వుత్తరాన్ని డైనింగ్ టేబుల్‌మీద పెట్టి బయటకు వచ్చేశాడు.

★ ★ ★

డ్రెస్సేసుకుని వెళ్ళిపోబోతున్న అతన్ని టీ తాగి వెళ్ళమని వారిస్తూ హాలులో కొచ్చిందామె. ఫ్లాస్క్‌లోని టీని కప్పుల్లో పోస్తూ అక్కడున్న తన బ్యాగ్‌ను చూసి ఆశ్చర్యపోయింది. పోయిన బ్యాగ్ తిరిగి అక్కడుండడం ఆమెకు ఆనందాన్ని కలిగిస్తోంటే దాన్ని ఆప్యాయంగా అందుకుంది. దాని పక్కనే వున్న వుత్తరాన్ని చూసి-''రాఘవజీ...'' అంటూ లోనికి కేకేసింది.

ఆమె పిలుపు విని చప్పున అక్కడికొచ్చాడు రాఘవజీ. పోయిన బ్యాగ్‌ను అందులో చెక్కు చెదరకుండా వున్న డబ్బును అతనికి చూపిస్తూ- ''అతను వచ్చి వీటినిక్కడ పెట్టాడు.'' అంటూ ఆ వుత్తరాన్ని అతనికందించి, సాగర్ యిక్కడే వుండివుంటాడని గదులన్నీ వెదుకుతూ బయటి వరకూ వచ్చి చూసింది. అతను కనిపించకపోయేసరికి నిరాశగా తిరిగి వెళ్ళింది.

''అయిన వారు కాలం చేసి అనాధనైన నేను, ఆదరించే వారు లేక నేర్చిన అక్షరాలు అన్నం పెట్టలేని తరుణంలో ఆకలి తీర్చుకోవడం కోసం దొంగగా మారాను. యిది చెడుమార్గమని చెప్పేవారులేక, కష్టం చేసే అలవాటు లేక బతకడం కోసం యిదే సులువైన దారని అవివేకంగా నమ్మి యిన్నాళ్ళూ దొంగగానే అసమర్థపు బతుకు బతుకుతూ వచ్చాను. అందులో ఎన్నో ఒడిదుడుకుల్ని ఎదుర్కొంటూ, స్థలాల్ని మార్చుకుంటూ వచ్చాను. అలాగే మీ యింట్లో దొంగలా ప్రవేశించాను. కానీ, నేనూహించని విధంగా నన్ను మీ కస్టమర్‌గా భావించి నేనూహించని అనుభవాన్ని అందించారు. ఆ ఆనందంతో సరిపెట్టుకోలేని నా దొంగబుద్ధి మీ బ్యాగ్‌ను కాజేసింది.

అంతడబ్బును తొలిసారిగా చూసి ఎగిరి గంతేసాను. కానీ, ఆ డబ్బును ఎందుకోసం వెచ్చిస్తున్నారో తెలుసుకునే సరికి నా మనసు నీరయింది. చేస్తున్నపని నీచమైనదైనా కూడా 'మంచి మనసుతో చేస్తున్న ఈ సహాయం వెలకట్టలేనిది. చీకట్లో చీకటి బతుకును బలవంతగా వెళ్ళదీస్తూ, చీకట్లో వున్న కొన్ని చిన్నారి బతుకులకు వెలుగు చూపెట్టాలనే మీ తాపత్రయం నన్ను కదిలించింది. అంతనీచమైన వృత్తిని చేస్తున్న మీరు యింత మంచి మనసు కలిగివుండడం నన్ను జీర్ణించుకోలేకుండా చేసింది. ''మనకెంత వున్నా తోటి వారిని ఆదరించాలనే మీ గొప్పతనం నన్ను మార్చింది.'' అందుకే ఈ డబ్బును తీసుకోలేకపోతున్నాను. మీరు ఆశించినట్లుగానే ఈ డబ్బును అనాథపిల్లలకు అందజేయండి. వీలైతే నేను కూడా మీలాగే తోటి వారికి సహాయపడేందుకు ప్రయత్నిస్తాను.

అంతేకాదు-యికనుండి ఈ దొంగబుద్ధిని వీడి, మనిషిగా, కాయకష్టం చేసుకుంటూనైనా సమర్థుడిలా బ్రతుకుతానని మనస్సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. మంచిమనిషిగా మారిన తర్వాత మరోసారి మిమ్మల్ని కలుసుకుంటాను. అంతవరకు సెలవు.

ఇట్లు,
ప్రేమతో సాగర్.

వుత్తరం చదివి దీర్ఘంగా ఆమెవంక చూశాడు రాఘవజీ.

ఎందువల్లో ఆమె బుగ్గలు కెంపులు దేలివున్నాయి. ఆమె కళ్ళలో ఓ రకమైన గర్వం తొణికిసలాడింది. అది అర్థం కానిదల్లా రాఘవజీకే!

★



### గిట్టుబాటు

దర్శకుడు ముకుల్ ఆనంద్ సినిమాల మాటెలా వున్నా యాడ్ ఫిలింస్ తీయడంలో మాత్రం సంచలనం సృష్టిస్తున్నాడు. తాజాగా అతను తీసిన యాడ్ 'రఫ్ అండ్ టఫ్' జీన్స్ యాడ్. ఇందులో అక్షయ్ కుమార్ పాల్గొన్నాడు. ఓ కథ మాదిరి చిత్రీకరించిన ఈ యాడ్ వల్ల తమ ప్రొడక్ట్ సేల్స్ అమాంతం పెరిగితీరతాయనే గట్టి నమ్మకంతో వున్నారు ఆ కంపెనీ వారు. ఇప్పటికే డెనిమ్ కంపెనీకి పోటీగా తయారైన ఈ రఫ్ అండ్ టఫ్ యాడ్ కాంపైన్‌కి 4 కోట్ల రూపాయల వరకూ ఖర్చు చెయ్యాలనుకుంటున్నారని ముకుల్ అంటున్నాడు. సినిమాలైతేనేం యాడ్ ఫిలింస్ అయితేనేం? అతనికి మంచి గిట్టుబాటుగానే వుంది కదా!

-జె.ఎం.